# ఈ అనంతకాల గమనంలో....



## తుర్లపాటి కృష్ణమూర్తి

**డ్రిల్లింగ్** బిట్‌కు ఏదో అడ్డు తగిలినట్లు సిగ్నల్ రాగానే పోర్టబుల్ డ్రిల్లర్‌ను ఆపు చేసింది ధారా. మిషన్‌మీది రీడింగ్ చూసింది. ఇరవై అయిదు మీటర్ల లోతు. ఒక క్షణం సేపు ఆలోచించాక విస్తుపోయింది ధారా. ఆ లోతులో అడ్డేమీ ఉండకూడదు. మరి, ఇదేమిటి?

సెల్ఫ్ సెన్సరీ ఇన్వెస్టిగేటింగ్ రాడ్‌ను పంపింది ఆ లోతుకు. ఆ రాడ్ స్పష్టంగా అడ్డును తడిమి చూసింది. 'మెటల్' అనే రీడింగ్‌ను పైకి పంపింది. వెంటనే ధారా ఆ రాడ్‌లో లైటు స్విచ్ నొక్కింది. ఆ రాడ్ ద్వారా బొమ్మ చిన్న స్క్రీన్‌మీద పడింది. అడుగూ, అడుగున్నర, అరంగుళాల కొలతలున్న స్టీలు బాక్స్!

వెంటనే మరొక స్విచ్ నొక్కింది ధారా. మెకానికల్ చెయ్యి ఒకటి ఆ కన్నంలో ప్రవేశించింది. రెండు నిమిషాలలో బాక్సుతో పైకొచ్చింది. దాన్ని ఒక టేబుల్‌మీద పెట్టించాక, అన్ని మిషన్లూ ఆపు చేసి, విస్తుపోతూ చూస్తూ నిలుచుంది ధారా. టెస్టర్‌ను ఆ పెట్టె దగ్గరకు తీసుకెళ్ళింది భయం భయంగా. అయితే రేడియేషన్ రీడింగ్ నెగెటివ్ చూపించింది! గట్టిగా నిట్టూర్చి, ఆ పెట్టెను ఇంట్లోకి తీసుకెళ్ళి, హాల్లో ఒక టేబుల్‌పైన పెట్టింది. ఒక నిమిషంలో దానికున్న తాళాన్ని కోసేసింది మెటల్ కట్టర్‌తో.

మూత తెరవాలంటే మళ్ళీ భయమేసింది. మెటల్ ఎక్స్‌రే మిషన్ ముందు పెట్టె లోపల ఉన్న వాటిని ఒక తెర మీదకు ప్రొజెక్టు చేసింది

కొన్ని వస్తువు లున్నాయి ఆ పెట్టెలో! అవేమిటో ధారాకు అర్థం కాలేదు. ప్రొజెక్టు అయిన బొమ్మను స్టిల్ చేసి అట్టే పెట్టింది స్క్రీన్ మీద.

వెంటనే టెలివిజన్‌లో ఒక మీట నొక్కి ఎదురుగా కూర్చుంది తెరమీద తన భర్త కనిపించ గానే.

''జారా! గ్రౌండ్ వాటర్ కోసం డ్రిల్లింగ్ చేస్తూంటే ఈ పెట్టె బయట పడింది'' అంటూ పెట్టెను టెలివిజన్ ముందు పెట్టింది.

భర్త చూశాడు దాని కేసి నిశితంగా.

''తెరువ్ లోపలేముందో చూద్దాం'' అన్నాడు.

''నాకు భయంగా ఉంది'' అంది ధారా.

''ఫరవాలేదు తెరు.''

ధారా మూత తెరిచింది గ్లోవ్స్ వేసుకున్న చేతులతో. లోపలి వస్తువుల్ని ఒక్కొక్కటే తీసి టేబుల్ మీద ఉంచసాగింది. జారాకూడా వింతగా చూడసాగాడు వాటి కేసి. పెట్టె ఖాళీ అయ్యాక ఆ వస్తువుల్ని చూస్తే వారి కేమీ వాటి అంతు చిక్కలేదు.

కుతూహలం మొహం నిండుగా ఉన్న జారా అన్నాడు:—''నేను వెంటనే ఇంటి కొస్తున్నాను. నేను వచ్చాక వాటి గురించి నాకబు చేద్దాం. అట్లాగే ఉంచు ముట్టుకోకు ఉట్టి చేతులతో.''

''ఫరవాలేదు. అవి ప్రమాదం లేనివే—టెస్టు చేశాను''.

''ఎందుకైనా మంచిది ముట్టుకోకు. అయిదు నిమిషాల్లో వచ్చేస్తానుగా!''

ధారా లిఫ్టులో మేడమీది హెలిపాడ్ దగ్గర కెళ్ళింది. మరో నిమిషంలో ఆమె భర్త వస్తున్న రెక్కలు లేని మినీ హెలికాప్టర్ కనిపించింది. నిశ్శబ్దంగా ఇంటిపైన గాలిలో నిలిచింది. అలాగే కిందకు దిగింది వెర్టికల్‌గా. జారా కిందకు దూకాడు. ఇద్దరూ కలిసి లిఫ్టులో హాల్లో కొచ్చారు.

ఆ వస్తువుల్ని అటూ ఇటూ తిప్పి చూశాడు, జారా, గ్లోవ్స్ ఉన్న చేతులతో. వాటి మీద ఏమీ రాసి లేదు. అర్థం కాలే దేమీ! టెలివిజన్ దగ్గర కెళ్ళి ఒక నెంబరు డయల్ చేశాడు. నోటితో చెప్పిన ఆ నెంబరుకు ఆటోమేటిక్‌గా కనెక్షన్ వచ్చి తెరమీద ఒక వ్యక్తి మొహం నిలిచింది.

ఇద్దరూ విష్ చేసుకున్నాక ఆ వస్తువుల్ని చూపించాడు జారా.

ఆ వ్యక్తికూడా మొదట ఆశ్చర్యపోయాడు. తరువాత చెప్పాడిలా: ''జారా! కంగారు పడకండి. అవి ప్రమాదకరం కావు. అవి అయిదు వందల సంవత్సరాల నాటివి. మెటల్ బాక్స్‌లో నిక్షిప్తమై మాకు లభించాయి. అటువంటివి మా మ్యూజియంలో కూడా ఉన్నాయి.

ఆ తొమ్మిదంగుళాల పొడవున్న పెట్టె లాంటి దాన్ని ఆ రోజుల్లో 'ట్రాన్సిస్టర్ రేడియో' అనే వాళ్ళు. దాని పక్కనే ఉన్న అడుగు పొడవున్న పెట్టె 'టేప్ రికార్డర్ కమ్ రికార్డు ప్లేయర్' వాటి పక్కగా ఉన్న చిన్న పెట్టెలో బహుశా 'టేప్ కాసెట్లు' ఉండొచ్చు చూడు.''.

జారా ఆ చిన్న పెట్టె తెరిచాడు. కేసెట్లు పది ఉన్నాయి అందులో.

''ఆ పక్కన ఉన్నది డైరీ. కాగితం వాడే రోజులవి. మన లాంటి పేపర్‌లెస్ సొసైటీ కాదు. అందులో దినచర్య వ్రాసుకునే వాళ్ళు. తారీఖు చూడు.''

జారా డైరీ తెరిచాడు. ''మై గాడ్! 2005'' అన్నాడు ఆశ్చర్యంగా.

''గుండ్రంగా ఉన్నవి 'గ్రామఫోన్ రికార్డులు'. వాటిని రికార్డు ప్లేయర్‌లో పెట్టి వినవచ్చు

ఆ పొడుగు పుల్లలాంటిది మనం వాడే పెన్ లాంటిదే. అయితే అది 'ఫౌంటెన్' పెన్! లిక్విడ్ ఇంక్ పోసి వ్రాసుకునే వాళ్ళు. అంతేనా. ఇంకేమైనా ఉన్నాయా?.

ధారా చెప్పింది అంతేనని.

మ్యూజియం వ్యక్తి తన కుతూహలాన్ని తీర్చుకునేందుకు అడిగాడు—"డైరీ తెరిచి పేరు అడ్రెసు చూడండి."

జారా చూసి చెప్పాడు, "మిస్టర్ స్వామి, మెడికల్ రిప్రజెంటేటివ్, హైదరాబాద్—500026".

ధారా వెంటనే అంది—"మన వూరే! వింతగా ఉందే."

మ్యూజియం వ్యక్తి చెప్పాడు. "2004 సంవత్సర చివరి నెలలో ప్రపంచ అగ్ర దేశాలుగా ఉన్న రష్యా—అమెరికాలకు యుద్ధం వచ్చింది. ప్రపంచ మంతటినీ తన వ్యాపార సంబంధాలతో బంధించి డెమోక్రసీ ఉద్ధరణ అనే నెపంతో ఆధిపత్యానికి అమెరికా, ప్రపంచ దేశా లన్నింటినీ కమ్యూనిజానికి బానిసలుగా చెయ్యాలనే తలంపుతో రష్యా ముఖాముఖి తల పడ్డాయి. ఒక నెల రోజుల పాటు—యుద్ధం సాధారణ ఆయుధాలతోనే సాగింది. అది క్రమంగా ప్రపంచ యుద్ధంగా మారింది. 'గెలుపెవరిదీ' అనే విషయం ఎన్ని రోజులకీ తేలక పోయేసరికీ అణ్వస్త్రాల ప్రయోగం జరిగింది. అయితే న్యూట్రాన్ కిల్లర్ బాంబులే ఎక్కువగా వాడబడ్డాయి కొన్ని దేశాలలో. హైడ్రోజన్ బాంబులు విధ్వంసక కాండను రేపి సర్వనాశనం చేస్తే, న్యూట్రాన్ బాంబులు సైలెంట్ కిల్లర్స్. అవి రిలీజ్ చేసే పాయిజన్ గాస్ ప్రాణాలను అరక్షణంలో పోగొడతాయి. నగరాలకు నగరాలు క్షణాలలో చచ్చిపోతాయి—అంటే జీవమున్న ప్రతిదీ చచ్చిపోయి, యధాతధంగా బిల్డింగులూ రోడ్లు అన్నీ కైవసం చేసుకోవచ్చు. కాని, బాంబులయితే ప్రయోగించారు గాని, ఆక్రమించేందుకు సైన్యం ఏదీ?!— అప్పటి ప్రపంచ జనాభాలో 95 శాతం మూడు నెలలే సాగిన ఆ యుద్ధంలో మరణించారు. గెలిచినవా రంటూ లేరు. ఓడిన వారూ లేరు. మిగిలిన 5 శాతం ప్రజల్లో నాలుగు శాతం వరకూ అణుధూళి యొక్క దుష్ఫలితాలకు బలైపోయారు కాల క్రమేణా. మిగతా ఒక శాతం ప్రజల్లో సగం మంది పిచ్చివాళ్ళయ్యారు. మిగిలిన కొద్ది మందీ ఆఖరి దప్పులతో వూగిసలాడే ప్రాణాలతో ధ్వంసంకాకుండా మిగిలి ఉన్న ప్రకృతిని వెదుక్కుంటువు వెళ్లావెదు రయ్యారు — వారి సంతతే మనం — వారి ఆ భయంకర అనుభవ ఫలితమే మనం ఇప్పుడు జీవిస్తున్న 'ప్రపంచదేశం' !!— మనం ఎంతో అదృష్టవంతులం— ఆ నాటి ప్రజలకన్నా. అవునా?"

జారా, ధారా అవునన్నట్లుగా తలూపారు. తర్వాత ఆ వస్తువుల్ని ఎలా వాడాలో విశదపరిచాడు ఆ వ్యక్తి.

"మీకు ఇంకా ఆ వివరాలు కావాలంటే చెప్పండి, ఆ రోజులకు చెందిన సమాచారపు మైక్రోడాట్స్ పంపిస్తాను. ప్రస్తుతానికి ఆఫ్."

ఆ వ్యక్తి మొహం మాయమైంది స్క్రీన్‌లోంచి.

జారా, ధారాలు కొంచెంసేపు నిశ్శబ్దంగా వాటినే చూశారు.

జారా వంగుని టేప్ రికార్డర్ కేసి పరీక్షగాచూసి "ఇందులో ఒక కేసెట్ ఉన్నట్లుంది" అన్నాడు.

"విందాం" అంది ధారా. ప్లగ్ పాయింట్‌కు కనెక్షన్ ఇచ్చాడు జారా.


'ప్లే' మీట నొక్కాడు జారా. ధారా నానుకుని కూర్చున్నాడు.

ఒక క్షణంసేపు గరగర మంది మిషను. ఇద్దరూ ఉగ్గపట్టుకొని చూడసాగారు.

ఉన్నట్లుండి వినిపించింది — ఒక గొంతు— కమ్మగా పాడసాగింది రికార్డర్‌లోంచి—

"ఈ అనంత కాల గమనంలో —
ఈ రవంత జీవన పయనంలో —
అందరు నీ వారూ—చివరకు మిగిలేదెవరూ లేరూ"

పాట స్టార్టు కాగానే జారా, ధారా ఒకరి నొకరు చూసుకున్నారు. చిన్నగా నవ్వుకున్నారు. మొదటి రెండు లైన్స్లూ కాగానే హాయిగా గాలి పీల్చారు. పల్లవి కాగానే నిల్చుని ఉన్నారు. పాట పూర్తయ్యే సమయానికి ఇద్దరూ కిటికీ దగ్గిర నిల్చునున్నారు. అనంతాకాశంలోకి చూస్తూ! పాట అయిపోయిం



## శ్రీ శివాష్టకము

ప్రభుం ప్రాణనాథం విభుం విశ్వనాథం
జగన్నాథ నాథం సదానంద భాజమ్
భవద్భవ్య భూతేశ్వరం భూతనాథం
శివం శంకరం శంభుమీశాన మీడే.

గళే రుండమాలం తనౌ సర్పజాలం
మహాకాల కాలం గణేశాది పాలమ్
జటా జూట గంగోత్తరంగై ర్విశాలం
శివం శంకరం శంభు మీశాన మీడే.

ముదామాకరం మండనం మండయంతం
మహా మండలం భస్మ భూషాధరం తమ్
అనాదిం హ్యపారం మహామోహమారం
శివం శంకరం శంభుమీశాన మీడే.

వటాధోనివాసం మహాట్టాట్టహాసం
మహాపాప నాశం సదా సుప్రకాశమ్ !
గిరీశం గణేశం సురేశం మహేశం
శివం శంకరం శంభు మీశాన మీడే.

గిరీంద్రాత్మజా సంగృహీతార్ధ దేహం
గిరౌ సంస్థితం సర్వదా సన్నగేహమ్
పరబ్రహ్మ బ్రహ్మాదిభిర్వంద్యమానం
శివం శంకరం శంభు మీశాన మీడే.

కపాలం త్రిశూలం కరాభ్యాం దధానమ్
పదాంభోజ నమ్రాయ కామం దదానమ్
బలీ వర్ధయానం సురాణాం ప్రధానం
శివం శంకరం శంభు మీశాన మీడే.

శరచ్చంద్ర గాత్రం గణానంద పాత్రం
త్రినేత్రం పవిత్రం ధనేశస్య మిత్రమ్
చరిత్రం విచిత్రం సదా సచ్చరిత్రం
శివం శంకరం శంభు మీశాన మీడే.

హరం సర్పహారం చితాభూవిహారం
భవం వేదసారం సదా నిర్వికారమ్
శ్మశానే వసంతం మనోజం దహంతం
శివం శంకరం శంభుమీశాన మీడే.

స్తవం యః ప్రభాతే నరశ్శూల పాణేః
పఠేత్ సర్వదా భర్గ భావానురక్తః
సపుత్రం ధనం ధాన్య మిత్రే కళత్రం
విచిత్రం సమాసాద్య మోక్షం ప్రయాతి.

దనిపించగానే ఉలిక్కిపడ్డా రిద్దరూ. ధారా పరిగెట్టు కెళ్ళింది బాక్ వైండ్ చేసింది. ప్లే నొక్కింది మళ్ళీ—

"ఈ అనంత కాల గమనంలో ..."

ఇద్దరి ఆనందానికి అవధుల్లేవు. వారికి తెలియ కుండానే అటూ ఇటూ కదలడం ప్రారంభమై— చివరకు గెంతడం మొదలెట్టారు. మళ్ళీ భాక్ వైండ్ చేశారు పాట అయిపోగానే—

ధారా టెలివిజన్ దగ్గరకు పరిగెట్టింది. ప్రక్కింటికి కనెక్షన్స్ అడిగింది. ప్రక్కింటి దంప తుల: తెరమీద కన్పించగానే — "వెంటనే రండి మా ఇంటికి — వో అద్భుతం చూపిస్తాం" అనరిచింది.

వాళ్ళిద్దరూ వచ్చారు. ఆ పాట విన్నారు. దూరంగా ఆరు మైళ్ళ దూరంలో ఉన్న మరో ఇంటి వాళ్ళను పిలిచారు. వారూ విన్నారు. చుట్టు ప్రక్కల అయిదా రొందల మైళ్ళ దూరంలో ఉన్న వారందరూ సాయంకాలాని కల్లా వాళ్ళింట్లో హాజ రయ్యారు. ఆ విధంగా అందరు కలవడం బహు అరుదు. ఏభై మంది రాత్రి బాగా గడిచేవరకూ పాటలు వింటూనే ఉన్నారు. 'మళ్ళీ రేపొస్తా'మంటూ అందరూ వెళ్ళారు.

తెల్లవారే వరకూ ఎలాగో నిద్రపోయి, నిద్ర లేస్తూనే ఇంకోసారి మొదటి కేసెట్టు పెట్టారు.

పాటలు వింటూనే తమ పనులు ముగించు కున్నారు. తన విమానంలో పనికి వెళ్ళాడు. ధారా వింటూనే ఉంది.


ఇంత చక్కటి అనుభూతి జీవితంలో మొదటి సారి! ఆ రోజు ప్రజలు ఇటువంటి అనుభూతుల్ని ఎన్నింటని పొందారో — ఎంత అదృష్టవంతులో అనుకుంది. మ్యూజియం వ్యక్తి యొక్క అభి ప్రాయం తప్పనిపించింది. వారి గురించి తెలుసుకోవా లనుకుంది. ఏ విషయం తెలుసుకోవాలి ముందుగా? ఆలోచించి ఒక నిర్ణయాని కొచ్చింది. పిల్లలు పుట్టడం, వారిని పెంచడం లాంటివి ముందుగా తెలుసుకోవా లనుకుంది. వెంటనే మ్యూజియంకు కనెక్షన్ అడిగింది మల్టీపర్పస్ టెలివిజన్ను. తనకేం కావాలో చెప్పింది.

మరో రెండు క్షణాల్లో ఒక మైక్రో ఫిల్మ డాట్ ప్రొజెక్షన్ స్లాట్‌లో పడటమూ, స్క్రీన్ మీద బొమ్మలతో విన్పిస్తున్న వ్యాఖ్య స్టార్టయింది. ధారా రికార్డ్ ప్లేయర్ ఆపు చేసేసింది.

స్క్రీన్ కేసే ఉత్సుకతతో చూడసాగింది.

మగవాడూ ఆడదీ కలవడమూ, వారి సంప ర్కమూ, ఆడది గర్భం ధరించడమూ, తొమ్మిది నెలలు గడవటమూ, ఆ కాల వ్యవధిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలూ మందులూ—చివరకు ప్రసూతి జరగ డమూ, పుట్టిన బిడ్డకు సపర్యలూ— అన్నీ వింతగా చూస్తూ కూర్చుంది ధారా. అయిపోగానే— 'ప్లీజ్ రిపీట్'' అనడిగింది. మళ్ళీ చూసింది. ఈ సారి వాటిని తన మైక్రో ఫిల్మ్‌లో భద్రపరుచుకుంది. ఆఫ్ కాగానే —

ఏదో తన్మయత్వంలో మునిగిపోయింది ధారా. అలా ఎంతసేపో కూర్చుంది. తనకు తెలియకుండానే



## శ్రీ శివ పంచాక్షరీస్తుతి

**నాగేంద్ర** హారాయ త్రిలోచనాయ
భస్మాంగ రాగాయ మహేశ్వరాయ
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మై న కారాయ నమశ్శివాయ.

మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమథనాథ మహేశ్వరాయ
మందార ముఖ్య బహు పుష్ప సుపూజితాయ
తస్మై మకారాయ నమశ్శివాయ.

శివాయ గౌరీ వదనారవింద
సూర్యాయ దక్షాధ్వర నాశనాయ
శ్రీ నీలకంఠాయ వృషధ్వజాయ
తస్మై శికారాయ నమశ్శివాయ.

వశిష్ఠ కుంభోద్భవ గౌతమాది
మునీంద్ర దేవార్చిత శేఖరాయ
చంద్రార్క వైశ్వానరలోచనాయ
తస్మై వకారాయ నమశ్శివాయ

యక్ష స్వరూపాయ జటాధరాయ
పినాక హస్తాయ సనాతనాయ
దివ్యాయ దేవాయ దిగంబరాయ
తస్మై యకారాయ నమశ్శివాయ.

పంచాక్షర మిదం పుణ్యం యఃపఠేచ్ఛివసన్నిధౌ
శివలోక మవాప్నోతి శివేన సహమోదతే.

రికార్డ్ ప్లేయర్ ఆన్ చేసింది వో రికార్డు పెట్టి, అది తీసేసి టేప్‌రికార్డర్‌లో తన కిష్టమైన పాటను వినసాగింది— "ఈ అనంత కాల గమనంలో ..."

ఆ పాట పూర్తయ్యేలోపల ఒక నిర్ణయాని కొచ్చింది ధారా. జారా రాగానే చెప్పాలి. ఏమంటాడో? నవ్వుతాడా, ఎగతాళి చేస్తాడా? ఏమైనా సరే—తన కోర్కె తీర్చుకోవాల్సిందే నన్న గట్టి పట్టుదల ఏర్పరుచు కుంది.

పాటలు వింటూనే ఆలోచిస్తోంది ధారా. స్క్రీన్ మీద యిందాక చూసిన పాపాయి— ఎంత ముద్దుగా ఉన్నాడు! అటువంటి బాబు తనకూ కావాలి— ఆ పద్ధతిలోనే!! అణు యుద్ధంలో అంతరించక ముందు ఉన్న నాగరికత ఎంత అందమైనది! మనిషికీ—మనిషికీ మధ్య ఎంత అనుబంధం— అటు వంటి చక్కటి అందాలను సృష్టించుకున్న వారే వాటిని చేజేతులా ఎట్లా నాశనం చేసుకో గలిగారు. బహుశా అహంకారం, దురాశ, స్వార్థం కారణాలు కావచ్చు. ఏమయితే నేం, ఆ అందాలను అనుభవించిన వారి అదృష్టమే అదృష్టం. వాటిని పోగొట్టుకున్న వారి సంతతిగా తమ దురదృష్టమునూ-ఇలా సాగు తున్నాయి ధారా ఆలోచనలు.

ఎప్పుడొచ్చాడో, ఏమో జారా ఆమె పక్కనే కూర్చొనున్నాడు.

"ఏమిటి తీవ్రంగా ఆలోచిస్తున్నావ్" అనడిగాడు చిన్నగా.

ధారా అతని మొహంలోకి చూసింది. రెండు క్షణాల పాటు నిశ్శబ్దం వహించింది. జారా ఎదురు చూశాడు జవాబు కోసం.

"జారా! నాకో పాపాయి కావాలి" అంది నెమ్మదిగా.

అర్థం కానట్లు చూశాడు జారా. "అప్పుడేనా? మనం ఇంకా సంవత్సరం పాటు ఆగాల్సుంటుంది— జనాభా లెక్కల ప్రకారం."

"అవును అప్పటికే కావాలి."

"ఆ విషయం ఇప్పుడెందుకు మరి?"

"ఇప్పటినుంచీ ప్రయత్నిస్తేనేగా అప్పటికి మన పాపాయి వచ్చేదీ."

జారా వంగుని ఆమె మొహంలోకి చూశాడు. "ధారా! ఏమిటి ఇలా మాట్లాడుతున్నావ్? వంట్లో బాగాలేదా?"

"అయామ్ ఆల్ రైట్! నేను పాపాయిని కోరు కునేదీ మన పద్ధతిలో కాదు—ఆ పాతల కాలం నాటి పాత పద్ధతిలో."

జారాకు అర్థం కాలేదు. ప్రస్తుతం ఆచరణలో ఉన్న పద్ధతి—

జనాభా లెక్కల శాఖవారు ఫలానా టైముకు మీరు ఒక బిడ్డను పొందవచ్చు అని చెబుతారు. అప్పుడు దంపతు లిద్దరూ 'హ్యూమన్ డెవలప్‌మెంట్ సెక్షన్‌కు వెళతారు. అక్కడ మగవానిలోని స్పెర్మ్, ఆడదాని లోంచి ఓవమ్ తీసి, లేబొరేటరీలో ఫెర్టిలైజ్ చేస్తారు. కోరుకున్న సెక్స్ దానికి కలగజేస్తారు. పిండధారణ, పోషణ—అంతా లేబరేటరీలో స్పెషల్ సెల్స్‌లోనే జరిగిపోతాయి. గర్భధారణ, నవమాసాలు మోయడం—కనడం వంటి కష్టాలు స్త్రీకి లేకుండా పోయి, కేవలం నెల రోజుల కాలంలోనే లేబరేటరీలో

వారి శిశువు తయారవుతుంది. నెల కాగానే వెళ్ళి వాళ్ళు బిడ్డను తీసుకుని ఇంటికి వెళ్ళడమే. బిడ్డ పెంపకంలోకూడా వివిధ శాఖల సహకారం ఉంటుంది. ఇంట్లో తల్లి దండ్రుల దగ్గర ఉండటమనేది అరుదైన విషయం. బిడ్డ పెరిగాక, భవిష్యత్తులో ఏం పని చేయాలో అందుకు తగినట్లుగా బ్రెయిన్ ట్యూనింగ్ ఉంటుంది. డాక్టర్లూ, ఇంజనీర్లూ, సైంటిస్టులూ —ఇలా కావాల్సిన మేరకు ఉత్పత్తి అవుతారు.

మరి ఇంకో పద్ధతి ఏమిటో జారాకు తెలియదు— అడిగా దామెను

మైక్రోఫిల్మ్‌ను ప్రొజెక్టు చేసింది ధారా. సిగ్గు ముంచు కొచ్చి ధారా కిచెన్‌లోకి వెళ్ళిపోయింది. జారా తెర కేసి చూడసాగాడు ఇంట్రెస్టింగా.

పూర్తికాగానే చిన్నగా నవ్వుకున్నాడు. గట్టిగా పిలిచాడు—"ధారా! ఇటు రా" అని. వచ్చి, ధారా తల వంచుకు నిలుచుంది. జారా ఆమె దగ్గరకు నడిచాడు. ఆమె గెడ్డం పైకెత్తి పెదిమలపై ఒక ముద్దు అంటించి, 'ఓకే' అన్నాడు.

● ● ● ●

తగిన డాక్టరు కోసం చాలా రోజులు అన్వేషించి విఫలు లయ్యారిద్దరూ. చివరకు మెడికల్ రీసెర్చి సెంటర్‌లో ఉన్న ప్రొఫెసర్ చన్నాను ఆశ్రయించారు. తమ కోర్కెను ఆయన ముందు బయట పెట్టారు. మొదట ఆయనకూడా వెనుకాడాడు. వారి కోరిక ఎంత బలీయంగా ఉందో గ్రహించాక అంగీకరించాడు. 'నూతన' పద్ధతిలో బిడ్డను పొందేందుకు సిద్ధపడిన వారి కోసం 'గతాన్ని' పరిశోధించడం ప్రారంభించాడు. అన్ని సమగ్రంగా తెలుసుకున్నాక ఇహ ధారాకు అన్ని విషయాల్లోనూ సలహాదారుగా చన్నా పని చేయసాగాడు.

నెలలు నిండుతున్నాయి. ధారా ముఖవర్చస్సు పెరిగింది. గర్వంగాఉండేది వీథితా స్త్రీలు చూడ్డాని కొచ్చినప్పుడు. జారాకూడా గర్వపడ్డాడు.

ఈ ప్రయోగం ప్రభుత్వ దృష్టిలో లోపడి, చన్నాను మందలించబోయింది. తమ నూతన ప్రయోగానికి తామే పూర్తి బాధ్యతను స్వీకరిస్తూ జారా, ధారాలు తెలియజేసేసరికి ప్రభుత్వం కూడా కుతూహలంతో ఎదురు చూడసాగింది ఫలితం కోసం.

● ● ● ●

ధారా ప్రసవించింది.

హాస్పిటల్లో స్పెషల్ వార్డులో బెడ్ పైన పడుకునిపక్కనే క్రెడిల్లోఉన్న పిల్లాడిని చూస్తూంది ఆ పిల్లాడినే చూస్తూ కూర్చొనున్నాడు జారా, పక్కనే ఉన్న ఒక కుర్చీలో.

ప్రొఫెసర్ చన్నా నిలుచున్నాడు వూయల పక్కనే అయిదారు వందల సంవత్సరాలనాటి పద్ధతిని అవలంభించి జయప్రదంగా ముగించినందుకు గర్వం తొంగి చూస్తూంది అతని కళ్ళల్లో.

పిల్లాడు బొద్దుగా ఉన్నాడు. హాయిగా నిద్ర పోతున్నాడు.

పేరు పెట్టారు వాడికి 'స్ఫూర్తి' అని.

● ● ● ●

ప్రభుత్వం ఆ దంపతులకు శుభాకాంక్షలు పంపించింది. దేశం యావత్తూ అంటే ప్రపంచమంతా ఈ వార్తతో ఏదో నూతన చైతన్యం వచ్చినట్లుగా మెరిసింది. పలు ప్రాంతాల నుంచి అభినందన సందేశాలు నిర్విరామంగా టీవీ సూపర్ టెలెక్స్‌లో అందుతున్నాయి. ప్రజల కోర్కెపై అయిదో రోజున పిల్లవాడ్ని, ఆ దంపతులను పరల్డ్ కమ్యూనికేషన్ సెటిలైట్ ద్వారా టీవీ లో అందరికీ చూపించారు. ఆ శతాబ్దంలోనే ఒక మహత్తరమైన సంఘటనగా స్ఫూర్తి జననాన్ని వర్ణించారు అందరూ.

అంతటితో ఆగలేదు.

ప్రొఫెసర్ చన్నాకు డిమాండు పెరిగిపోయింది. '20 వ శతాబ్దంలో శిశుజననం' అనే అంశంపై అతను ప్రసంగా లివ్వడం ప్రారంభించాడు. ఆ ప్రసంగాలను స్పెషల్‌గా వరల్డ్ సెటిలైట్ ద్వారా ప్రసారం చేయసాగారు. పలు మూలల నుంచీ స్పెషలిస్టులు వచ్చి చన్నాను కలిశారు. ముఖతః సమాచారాన్నంతా సేకరించుకున్నారు, వారి వారి ఏరియాల్లో ఉపకరించేందుకు. వయస్సులో ఉన్న స్త్రీలందరూ ధారాలాగా పిల్లల్ని కనాలనుకున్నారు. అనతి కాలంలోనే యాంత్రికమైన 'హ్యూమన్ డెవలప్‌మెంట్' పద్ధతికి స్వస్తి చెప్పడం జరిగింది. ఆ పద్ధతిలోనే ఒక భాగమైన 'బ్రెయిన్ ట్యూనింగ్' కూడా త్యజించబడింది.

రోజులు దొర్లాయి. నెలలు నిండాయి. సంవత్సరాలు గడిచాయి.

ప్రజలు ఉబలాట పడ్డారనీ, ఆనందంగా ఉన్నారనీ పోనీలెమ్మనుకుని ప్రభుత్వం నిర్లిప్తత వహించింది కొంతకాలానికి.

పర్యవసానం? !

● ● ● ●

కాలగమనంలో—

స్ఫూర్తికి ఒక చెల్లెలు పుట్టింది. పాత అంటే ఇరవయ్యో శతాబ్దం నాటి గ్రంథాలు తిరగేసి ఒక పేరు ఎంచుకున్నారు. స్ఫూర్తి చెల్లెలు పేరు ఆర్తి. అంతకన్నా ఎక్కువ మంది పిల్లలకు ప్రభుత్వం అనుమతించ లేదు కనక ధారా నిరాశ చెందింది. వారిద్దర్నీ అపురూపంగా చూసుకుంటూ పెంచుకో సాగారు ఆ దంపతులు. అదే విధంగా—

ఎన్నో వేల దంపతులు తమకు కలిగిన బిడ్డల్ని పెంచుకుంటున్నారు, అతి ప్రేమగా. మనుష్యుల్లో మళ్ళీ అనుబంధాలకూ, మమతలకూ తావేర్పడింది.

ఏళ్ళు గడిచిన కొద్దీ —

ప్రభుత్వానికి చికాకు పెరగసాగింది.

పిల్లల్ని కనడం, వారిని పెంచడం అనే కార్యక్రమానికి ఇచ్చినంత ప్రాధాన్యత తమకు నిర్దేశించిన పనులకు ప్రజలు ఇవ్వడం లేదనే విషయం గుర్తించే సరికి — ఒక జనరేషన్ గాప్ వచ్చేసింది...

స్ఫూర్తిని డాక్టరు చేద్దా మనుకున్నారు తల్లి తండ్రులు. ఆ మాటవిని స్ఫూర్తి నవ్వు పులుము కున్నాడు మొహంనిండా. "నా ధ్యేయం వేరు. ముందు డాక్టర్నయినా, సైంటిస్టునయినా చివరకు లీడర్ నవ్వాల్సిందేగా!" అన్నాడు.

ధారా, జారాలు మొహమొహాలు చూసుకున్నారు.

మరి కొన్నేళ్ళకు ...

స్ఫూర్తి నిజంగానే లీడరయ్యాడు. 'పాతపద్ధతిలో



# శ్రీ లింగాష్టకము

బ్రహ్మ మురారి సురార్చితలింగమ్
నిర్మల భాసిత శోభితలింగమ్
జన్మజ దుఃఖ వినాశకలింగమ్
తత్ప్రణమామి సదాశివలింగమ్
దేవముని ప్రవరార్చిత లింగం
కామదహం కరుణాకర లింగమ్
రావణ దర్ప వినాశన లింగమ్
తత్ప్రణమామి సదాశివలింగమ్
సర్వసుగంధ సులేపిత లింగమ్
బుద్ధి వివర్ధన కారణలింగమ్
సిద్ధ సురాసుర వందిత లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్
కనక మహామణి భూషిత లింగమ్
ఫణిపతివేష్ఠిత శోభితలింగమ్
దక్ష సుయజ్ఞ వినాశన లింగమ్
తత్ప్రణ మామి సదాశివలింగమ్
కుంకుమ చందన లేపిత లింగమ్
పంకజ హార సుశోభిత లింగమ్
సంచిత పాపవినాశన లింగమ్
తత్ప్రణ మామి సదాశివ లింగమ్
సుర గురు సుర వర పూజిత లింగమ్
సురవర పుష్ప సదార్చిత లింగమ్
పరాత్పరరం పరమాత్మక లింగమ్
తత్ప్రణమామి సదాశివ లింగమ్
లింగాష్టక మిదం పుణ్యమ్
యఃపఠే చ్ఛివ సన్నిధవు
శివలోక మవాప్నోతి
శివేన సహ మోదతే.

మొట్ట మొదట పుట్టిన వాడు స్ఫూర్తి! ఆ పాప్యులారిటీ అతనికి సహకరించింది. ఆ ఏరియాకి తానే నాయకుడన్నాడు ఒక రోజున. అతని తరం వాళ్ళందరూ 'జై జై' అన్నారు. ప్రభుత్వం ఏమీ చేయలేక పోయింది వారి సంఖ్యాబలాన్నిచూసి. మెజారిటీ ప్రజలు అతనివైపు పున్నారు.

వేరేచోట— ఇంకోడు "నేనే లీడర్" నన్నాడు. మరో చోట—వేరొకడు. ఇలా అనేకులు నాయకులుగా ప్రకటించుకున్నారు. వివిధ నాయకుల మధ్య బల ప్రదర్శన అవసరం లేకుండానే కొంతకాలం పాటు ఎవరు డిక్లేర్ చేసుకున్న ఏరియాల్లో వారు పరిపాలన మొదలెట్టారు సాఫీగా. సరిహద్దుల్ని సజావుగానే నిర్ణయించేసుకున్నారు.

ఒకటే దేశంగా ఉన్న భూమి కొన్ని దేశాలుగా చీలింది ...

ఇంకొన్నేళ్ళకు ...

ఇరవై అయిదవ శతాబ్దంలో ఇరవయ్యో శతాబ్దపు పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతీ దేశంలో అనేక రాజకీయ పార్టీలు ఏర్పడ్డాయి. వాటి మధ్య కీచులాటలు ఆరంభమైనాయి. సంఖ్యాబలం పుంజుకోవాలి గనుక జననాలపై నియంత్రణను తీసేయడం జరిగింది. జనాభా పెరిగిపోతోంది. దోపిడీలు, హత్యలు మానభంగాలు అతి సామాన్యమై పోయాయి. అంత ర్యుద్ధాలు చెలరేగాయి. బలమైన దేశాలు బలహీన దేశాలను కబళించడం ప్రారంభించాయి! ! ...

ధారా బాక్‌యార్డ్‌లో నిల్చునుంది, నడుం వంగిపోతూ.

ఎన్నో ఏళ్ళ క్రితం భూమిలోంచి దొరికిన స్టీలు నల్ల పెట్టెలో వస్తువుల్ని యథాతథంగా ఉంచింది. భూమిలోనే పాతిపెట్టాలని ముందుకు సాగింది.

వెంటనే ఒక ఆలోచన వచ్చి, వళ్ళు కంపించింది. మళ్ళీ భవిష్యత్తులో ఎవరైనా తనలాంటి వారు దీన్ని త్రవ్వి తీస్తే?!

మనసు మార్చుకుంది. ఆ పెట్టెతోపాటు ఆ వస్తువుల్ని కూడా 'డిమాలిషన్ కేజ్' లోకి నెట్టి, మీట నొక్కింది కళ్ళుమూసుకుంటూ. క్షణంలో అవి గుప్పెడు ఆవిరిగా మారి ఆకాశంలో కలిసి పోయాయి!

ధారా సంతృప్తిగా నిట్టూర్చింది. తన తరం వాళ్ళకు తన వలన జరిగిన నష్టం ముందు తరాల వాళ్ళకు జరగకుండా ఏర్పాటు చేశా ననుకుంది. ఆ విధంగా పాప పరిహారం చేసుకున్నా ననుకుంది. కాని —

ఈ అనంత కాల గమనంలో వైజ్ఞానికంగా మనిషి ఎంతెంత అభివృద్ధిని సాధించినా కూడా ఆ అభివృద్ధి కేవలం యాంత్రిక నాగరికతకే పరిమితమై ఉంటుందనే కాల్పనిక సత్యం ఆమె గ్రహించుకోలేదు. మానవనైజం అభివృద్ధి చెందగలిగింది కాదనే నిజం ఆమెకు అర్థం కాలేదు.

పగలూ—రాత్రి, వెలుతురూ—చీకటి, ఉత్పత్తీ—నశింపు ... ఇవన్నీ చక్రీయంగా సంభవించేవే. ఎవరూ ఎన్నటికీ ఆపలేరు వాటి చక్రీయ సంభావ్యతను. అది సృష్టి రహస్యం. విలువలు, ప్రమాణాలు ఉన్నతంగా ఉన్నప్పుడు అవి శాశ్వతమని అనుకుంటూ పొంగిపోతాడు మనిషి. అవి పతనమవుతుంటే



# శ్రీ బిల్వాష్టకము

త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రం త్రియాయుధం
త్రిజన్మ పాపసంహారం ఏకబిల్వం శివార్పణమ్
త్రిశాఖై ర్బిల్వ పత్రైశ్చ హ్యచ్ఛిద్రైః కోమలైః శుభైః
శివపూజాం కరిష్యామి ఏకబిల్వం శివార్పణమ్

అఖండ బిలపత్రేణ పూజితే నందికేశ్వరే
శుద్ధ్యంతి సర్వ పాపేభ్య ఏకబిల్వం శివార్పణమ్
సాలగ్రామశిలా మేకాం జాతు విప్రాయయోర్పయేత్
సోమ యజ్ఞ మహాపుణ్యం ఏకబిల్వం శివార్పణమ్

దంతి కోటి సహస్రాణి వాజపేయ శతానిచ
కోటి కన్యా మహాదానం ఏకబిల్వం శివార్పణమ్

పార్వత్యా స్స్వేద తోత్పన్నం మహాదేవస్య చప్రియ
బిల్వవృక్షం నమస్యాయ ఏకబిల్వం శివార్పణమ్
దర్శనం బిల్వవృక్షస్య స్పర్శనం పాపనాశనం
అఘోర పాపసంహారం ఏకబిల్వం శివార్పణమ్

మూలతో బ్రహ్మ రూపాయ మధ్యతో విష్ణురూపిణే
అగ్రతశ్శివరూపాయ ఏకబిల్వం శివార్పణమ్
బిల్వాష్టక మిదం పుణ్యం యః పఠేచ్ఛివ సన్నిధౌ
సర్వ పాపవినిర్ముక్తః శివలోక మవాప్నుయాత్



గ్రహించలేడు. పూర్తిగా పతనమైనప్పుడు క్రుంగిపోతాడు. ఈ ఆశ—నిరాశల సంఘర్షణనుంచి, మంచీ—చెడుల చక్రాల నుంచి మనిషికి ఎన్నటికీ విముక్తి రాదు మనిషనే వాడు ఉన్నంతకాలం. అయితే తనకు తెలియకనే వాటితో సహజీవనం మనిషి ఎన్నడో నేర్చేసుకున్నాడు. ఎన్ని నేర్చుకున్నా కూడా నివార్యాలేవో, అనివార్యాలేవో గ్రహించలేకున్నాడు. వాటి మధ్య విచక్షణ చేయగల శక్తి మనిషికి ఎన్నటికీ రాదు. కారణం— మనిషిలో ఉండే 'అంతా తానే' అనుకునే 'అంతా తనకు తెలుసు'ననే "అహం"— అందుకనే అనుక్షణం పతనానికేసి నడుస్తుంటాడు మనిషి.

ధారా బరువుగా లోపలకు నడిచింది.

అయిదు నిమిషాల అనంతరం —

ధారా, జారా, ప్రొఫెసర్ చన్నాలు కూర్చునున్నారు ఒక టేబుల్ చుట్టూ. డిమ్‌గా ఉంది లైటు ఆ గదిలో

ముగ్గురూ నడుం వంగిపోయిన వృద్ధులే ఇప్పుడు. దిగులు, పశ్చాత్తాపం వారి మొహాల్లో వయసును మించిన అనేక ముడతల్ని నిలిపాయి.

ప్రొఫెసర్ చన్నా ఇప్పుడు ప్రొఫెసర్ కాడు. ఎప్పుడో మానేశాడు తన వృత్తి. అతని హృదయం పశ్చాత్తాపంతో భగ్నమంటోంది.

జారా ఇప్పుడు పనిచేయలేడు. అతనిది ట్యూన్ చేయబడిన మెదడే అయినా కూడా శారీరకంగా ఎన్నో మార్పులు వచ్చేశాయి, పాత పద్ధతిలో సెక్సు జీవితం ఆరంభించాక. అతని దిగులు ఈ వృద్ధాప్యంలో తన గురించి కాదు. తనయుడి అధికార దాహం గురించి. వాడు ఏమైపోతాడో అనే దిగులు.

తనయుడి గురించిన దిగులుతోపాటు మరో దిగులు కూడా ఉంది ధారాకు. దాని గురించే ఆలోచిస్తోంది.

ఆర్తి నిన్ననే చెప్పింది తాపీగా, ఆ విషయం ఎంతో సామాన్యమైనదైనట్లు — 'నేను కడుపుతో ఉన్నాను. నువ్వు అమ్మమ్మవి కాబోతున్నావ్' అని.

ఆ షాక్‌లోంచి తేరుకున్నాక — 'ఎవరు?' అనడిగింది తను ఆందోళనగా, ఎవరో తెలిస్తే బ్రతిమాలాడి పెళ్ళిచేద్దామనే తలంపుతో.

ఆర్తి తేలిగ్గా నవ్వేసింది. తను రెట్టించి అడిగింది 'ఎవరు, వాడు?' అని.

ఆర్తి అన్నది గొంతు మార్చుకుంటూ—"ఏమో!"

★